క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్: నర్సాపూర్(జి) మండలకేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ డి.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నర్సాపూర్(జి), కుస్లీ, అంజనీతండా గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

శుద్ధజల యంత్రం అందజేత



రవికుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

కుభీర్: మండలంలోని పల్సి గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పురంశెట్టి రవికుమార్ రూ.18వేల విలువైన 100 లీటర్ల సామర్థ్యం కలిగిన శుద్ధజల యంత్రం(వాటర్ ప్యూరిఫైడ్) శుక్రవారం అందించారు. హెచ్ఎం సురేశ్, ఉపాధ్యాయులు రవికుమార్‌ను శాలువాతో సన్మానించారు.

పాఠశాలకు బ్యాండ్ అందజేత

సోన్: మండలంలోని పాక్‌పట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు శుక్రవారం అదే గ్రామానికి చెందిన మద్దికుంట మల్లేశ్ రూ.6 వేల విలువైన బ్యాండ్‌ను విరాళంగా ఇచ్చారు. హెచ్ఎం ఎస్.వెంకన్న, గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు పంపిణీ

మామడ: మండలంలోని కొరిటికల్ ప్రాథమిక పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు ఆ గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2006–07లో పదోతరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం రూ.ఐదు వేల విలువైన బ్యాగులు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన శనిగారపు భూమేశ్ రూ.5200 భోజనం చేసే ప్లేట్లు అందించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అందించారు. దీంతో ఆయనను పలువురు అభినందించారు.

శ్రీకాంతచారికి నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామారావు

భైంసాటౌన్: తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుడు శ్రీకాంతచారి జయంతి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక శ్రీకాంతచారి కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, ఇతర ప్రజాసంఘాల నాయకులు హాజరై తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా జానుబాయి



ఖానాపూర్: తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా పెంబి మాజీ జెడ్పీటీసీ భుక్య జానుబాయి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ జాగృతి బలోపేతానికి పాటుపడుతానని జానుబాయి తెలిపారు.

ఆలయంలో పూజలు

ఖానాపూర్: పట్టణంలోని వాసవిమాత ఆలయంలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి భక్తులు చీర, సారె, పూలు, పండ్లు సమర్పించారు. అనంతరం మహిళలు ఊరేగింపుగా వెళ్లి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. సభ్యులు జితేందర్, రవీందర్, సతీశ్, రమా తదితరులున్నారు.

నీలుగాయి మృతి

సారంగపూర్: మండలంలోని అడెల్లి మహాపోచమ్మ ఆలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరించే నీలుగాయి శుక్రవారం కుక్కల దాడిలో మృతి చెందింది. నీలుగాయిని తరుముతూ వచ్చిన ఊరకుక్కలను స్థానికులు, అడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ భోజాగౌడ్ చెదరగొట్టారు. అటవీశాఖకు సమాచారమివ్వగా డీఆర్‌ఓ నజీర్‌ఖాన్ వచ్చి తీవ్రంగా గాయపడ్డ నీలుగాయికి వైద్యం అందించేందుకు యత్నించినా మృతి చెందింది. నీలుగాయి కళేబరంను అడవిలో పాతిపెట్టారు. ఎస్ఎఫ్ఓలు రశీద్, సంతోష్, భీమేశ్, ఎఫ్‌బీఓలు, తదితరులు ఉన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

జిల్లావ్యాప్తంగా శుక్రవారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, పలు సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పోలీస్‌స్టేషనతోపాటు బాసర రైల్వేస్టేషన్‌లో అధికారులు, నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. అధికారులు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఖానాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, భైంసా ప్రభుత్వ ఏరియాస్పత్రిలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా కోర్టు ఆవరణలో జడ్జి దేవేంద్రబాబు, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖానాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



బాసర: ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల ప్రదర్శన



లక్ష్మణచాంద: కేజీబీవీలో వందనం చేస్తున్న విద్యార్థినులు



భైంసా ఏరియాస్పత్రిలో జెండా వందనం చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



బాసర గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద..



నర్సాపూర్(జి) తహసీల్దార్ కార్యాలయంలో..



లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



భైంసారూరల్: చుచుంద్‌లో..



ముధోల్‌లో జెండా వందనం చేస్తున్న అధికారులు



నిర్మల్‌రూరల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద వందనం చేస్తున్న ఆర్డీవో రత్నకల్యాణి



దస్తురాబాద్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న విశ్వంబర్



కుభీర్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..



దిలావర్‌పూర్ : తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న అధికారి



భైంసా కోర్టు ఆవరణలో వందనం చేస్తున్న జడ్జి దేవేంద్రబాబు, తదితరులు



పెంబి : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..



తానూరు: ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో..



నిర్మల్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం వద్ద..



భైంసాటౌన్: సబ్‌కలెక్టర్ కార్యాలయంలో..



మామడ: జెండావిష్కరణలో అధికారులు



సోన్: గంజాల్ గ్రామంలో జాతీయ జెండా ఎగురవేసిన నాయకులు



భైంసాటౌన్: పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న ఏఎస్పీ అవినాష్‌కుమార్



కుంటాల: ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల విన్యాసం

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

లక్ష్మణచాంద: పీఏసీఎస్ సంఘాల్లోని పాలకవర్గం పదవీకాలం మరో 6 నెలల పొడిగించినందుకు లక్ష్మణచాందలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు నాగేశ్వరరావు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కృష్ణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. డీసీసీబీ వైస్‌చైర్మన్ రఘునందన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, వెంకటరాజు, రాజేశ్వర్, రమేశ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేశ్వరం: పీఏసీఎస్ సొసైటీల పాలవర్గం పదవీకాలం పొడిగించినందుకు శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో కార్యవర్గ సభ్యులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చైర్మన్ రత్నాకర్‌రావు, సొసైటీ డైరెక్టర్లు సుధీర్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి ఉన్నారు.



లక్ష్మణచాందలో క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

దిలావర్‌పూర్: మండలకేంద్రంలోని బన్సపల్లి పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలకవర్గ సభ్యులు క్షీరాభిషేకం చేశారు.

సంక్షిప్త వార్తలు

రైతుల ఉత్పత్తిదారుల సంస్థతో లాభాలు

కుంటాల: కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి దారుల సంస్థ(ఎఫ్‌పీవో)తో రైతులకు లాభాలు ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం పేర్కొన్నారు. శుక్రవారం పీఏసీఎస్ కార్యాలయంలో రైతులతో సభ్యత్వం చేయించారు. ప్రతి రైతు రూ.2వేలు చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం మరో రూ.2వేలు చెల్లించి మార్కెట్, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు తక్కువ ధరకే అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, సీఈవో నాగభూషణం, మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జుట్టు మహేందర్, తోట రాఘవేందర్, సిబ్బంది మురళి, మహేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

కుంటాల: మండలకేంద్రంలోని ఓ పాఠశాలలో శుక్రవారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్ నుంచి లక్ష్మణచాందకు వచ్చే ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మండలకేంద్రానికి చెందిన రజనీకాంత్ శ్రమదానం చేసి గుంతలు పూడ్చివేశాడు. శుక్రవారం అతడిని నాయకులు అడ్వాల రమేశ్, ముత్యం రెడ్డి సన్మానించారు. ఇందులో తహసీల్దార్ సరిత, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, చిన్నయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి నడిపితే చర్యలు

తానూరు: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ జుబేర్ సూచించారు. శుక్రవారం మండలంలోని హిప్నెల్లి గ్రామ సమీపంలోని తానూరు–భైంసా రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు ధ్రువీకరణ పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది ఉన్నారు.

నిర్మల్: నర్సాపూర్(జి) మండలకేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. వాహన ధ్రువపత్రాలు సరిగా లేని వాహనాలతోపాటు హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించారు. ఏఎస్ఐ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రోత్సాహక బహుమతులు అందజేత

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం 2024–25(గతేడాది)లో పదోతరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బీజేపీ నాయకులు యాతాళం చిన్నారెడ్డి ప్రోత్సాహ బహుమతులు అందించారు. పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన అఖిలకు రూ.ఐదు వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన సంధ్యకు రూ.మూడు వేలు, తృతీయ స్థానంలో నిలిచిన చరణ్‌కు రూ.2 వేలను తనవంతుగా అందించారు. ఎంఈవో నరేందర్, నాయకులు పోతారెడ్డి, కృష్ణ, సుదర్శన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లనగ్రోవి బహూకరణ

కుంటాల: మండలకేంద్రంలో కృష్ణాష్టమి సప్తమి వేడుకలు కొనసాగుతున్నాయి. అదే గ్రామానికి చెందిన బోగ లావణ్య–నర్సయ్య దంపతులు శుక్రవారం శ్రీకృష్ణ దేవాలయంలో కృష్ణునికి నాలుగున్నర తులాల వెండి పిల్లన గ్రోవిని బహూకరించారు. అనంతరం దాతను అభినందించారు.

మహాసభలకు తరలిరావాలి

భైంసాటౌన్: బాసరలో ఈనెల 24న నిర్వహించే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆరో జిల్లా మహాసభలకు సభ్యులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌చారి కోరారు. శుక్రవారం పట్టణంలో భైంసా డివిజన్‌లోని అన్ని మండలాల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, తల్లోజు ఆచారి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడితోపాటు కార్యవర్గ సభ్యులు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకోజి కిషన్, జిల్లా కోశాధికారి గంగ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, సాగర్, అశోకవర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

దస్తురాబాద్: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన దస్తురాబాద్‌కు చెందిన వరెల్లి మల్లేశ్‌రెడ్డి, బుట్టాపూర్ గ్రామానికి చెందిన చంచు రాజేందర్‌ను శుక్రవారం మండలకేంద్రంలో కార్యకర్తలు సన్మానించారు.

పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గాడ్పు చందు ప్రమాదంలో గాయపడి నిర్మల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడిని శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ పరామర్శించారు. సేవ్యానాయక్ తండాలో మాజీ ఉపసర్పంచ్ గుగ్లావత్ రాజేశ్ మృతిచెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు.

బాధితులకు గ్రామస్తుల చేయూత

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పెంటోళ్ల ప్రియాంక ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి మూడేళ్ల కుమారుడు ప్రణయ్, మూడు నెలల కుమార్తె ప్రిన్సి ఉన్నారు. పేద కుటుంబం కావడంతో వీరి పిల్లలను పోషించేందుకు గ్రామ యువకులు ముందుకొచ్చారు. నిఖిల్ రెస్టారెంట్ యజమాని అనంతుల నిఖిల్ చిన్నారులకు దుస్తులు, మూడు నెలలకు సరిపడ బియ్యం, కిరాణాసామగ్రి అందించారు. భీంసేన యూత్ సభ్యులు రూ.15వేలు, మాజీ ఎంపీటీసీ అశోక్, భోజన్న రూ.7వేలు బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



విరాళాలు అందిస్తున్న గ్రామస్తులు

ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న కార్తీక్

లోకేశ్వరం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈనెల 22న భైంసాలోని సురలోక్ గార్డెన్‌లో దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని.. తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా అధికార ప్రతినిధి కల్లెడ సాయి మాదిగ, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల రాజు, వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి భోజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గడ్డం తుకారం, నాయకులు భోజన్న, లక్ష్మణ్ ఉన్నారు.

బుద్ధుడి బాటలో నడుద్దాం

తానూరు: ప్రపంచానికి శాంతి, అహింస మార్గం చూపిన బుద్ధుడి బాటలో అందరం నడుద్దామని పూజ్యబంతే బుద్ధఘోష్ అన్నారు. శుక్రవారం మండలంలోని జౌలా(బి) గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో వర్షవాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన బౌద్ధధమ్మము ప్రత్యేకతలు అనే అంశంపై కార్యక్రమంలో మాట్లాడారు. యువత మత్తుకు దూరం ఉండి సమాజంలో ప్రజ్ఞ, మైత్రి కరుణ అనే భావనలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. మూఢ నమ్మకాలకు దూరం ఉంటూ.. శాస్త్రీయ దృక్పథం పెంచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహాసభ జిల్లా నాయకులు రమేశ్‌బాబు వాగ్మారే, ఆయా మండలాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరంగా బైక్ ర్యాలీ

నిర్మల్‌చైన్‌గేట్: స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూజాది కార్యక్రమాలు నిర్వహించి బైక్ తిరంగా ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాతమార్కెట్, నగరేశ్వర్‌వాడ చౌరస్తా, శాంతినగర్ రోడ్, ఈద్‌గాం, కొత్త బస్టాండ్, తిరుమల టాకీస్ మీదుగా మహేశ్వర్ రెడ్డి ఇంటి వరకు కొనసాగింది.



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి